05ATP09_05ATP09.qxd 10-07-2025 AM 12:03 Page 1



# అమడుగూరు ప్రాథమిక సహకార సోసైటీ అధ్యక్షునిగా గోపాల్‌రెడ్డి ఎంపిక

అమడగూరు, జూలై 9 ప్రభాతవార్త

అమడగూరు ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షునిగా మండలంలోని గుండువారిపల్లి గ్రామానికి చెందిన ఒ.గోపాల్‌రెడ్డిని బుధవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ఎంపిక చేశారు. ఆయన గత 5 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కన్వీనర్‌గా సేవలందించారు. అయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, కుమార్‌రెడ్డి, మామిడిమాకులపల్లె రాజారెడ్డి, డైరెక్టర్లుగా డీలర్ జవకల ఆదినారాయణ, కొత్తపేటకు చెందిన సీనియర్ నాయకులు హైదరవలిని ఎంపిక చేయడం చాలా సంతోషకరమని మండలంలోని బిసిలకు ఒక డైరెక్టర్‌గా మైనార్టీలకు ఒక డైరెక్టర్‌గా అవకాశం కల్పించినందుకు వారు ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గురువారం కొత్తచెరువులో జరిగే మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవు తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు మహాసభకు మండల వ్యాప్తంగా ప్రతి ఒక్క నాయకు డు, కార్యకర్త తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దక శివారెడ్డి, కమ్మల జెసిబి భాస్కర్, మహమ్మదాబాద్ డైరి శీనా, కందుకూరుపల్లి జానీ, డీలర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డిని సన్మానించిన దృశ్యం



మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిని సన్మానించిన దృశ్యం

# ఓడిసి సింగిల్ విండో అధ్యక్షులుగా మహబూబ్ బాషా

కదిరి, జూలై 9, ప్రభాతవార్త : ఓబులదేవరచెరువు సింగిల్ విండో (సహకార పరపతి సంఘం) అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ బాషాను ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డైరెక్టర్లుగా కొండకమర్లకు చెందిన గొర్ల శంకరయ్య, టి కుంట్లపల్లికి, చెందిన ముని నాయుడు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల మహబూబాషా మాట్లాడుతూ. టీడీపీ పార్టీ అభివృద్ధికి నిస్వార్థ సేవలు అందించినందుకే నన్ను సింగిల్ విండో అధ్యక్షు నిగా ఎంపిక చేసి తగిన గుర్తింపు ఇచ్చిందన్నారు. ఈ పదవి నాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. రైతుల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. నా ఎంపికు సహకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు. సింగిల్ విండో చైర్మన్‌గా ఎంపికైన తుమ్మల మహబూబ్ బాషా కు కన్వీనర్ జయచంద్ర, జెడ్పిటిసి మాజీ సభ్యులు ఓబుల్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పిట్టా ప్రభాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ పొగాకు జాకీర్ అహ్మద్, ఇడగుట్ట ఆంజనేయులు, దండగల చెన్నకేశవులు, బాలకృ ష్ణారెడ్డి ఇర్షాద్, సంఘాల శ్రీనివాసులు, బాబ్జాన్, సంఘాల శ్రీనివాసులు, అంజనప్ప, శివారెడ్డి, తదితర కార్యకర్తలు, మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.



మహబూబ్ బాషా



మహబూబ్ బాషాను సన్మానిస్తున్న నాయకులు

# పనికి తగ్గ వేతనం కల్పించాలి : సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, తహసిల్దార్ కు వినతి

తలుపుల, జులై 09, ప్రభాతవార్త:

పనికి తగ్గ వేతనం కల్పించాలని కార్మికులు అంగన్వాడి ఆశ పారిశుద్ధ కార్మికులు బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి మెయిన్ రోడ్ మీదుగా బస్టాండ్ ఆవరణమునకు చేరుకొని మానవహారంగా ఏర్పడి తమ సానుకూలమైన డిమాండ్లను పరిష్కరించాలని సిపిఎం అనుబంధ సీఐటీయూ నాయకుల మహబూబ్ బాషా అంగన్వాడి యూనియన్ నాయకురాలు సుశీల ఆశ యూనియన్ నాయకురాలు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనికి తగ్గ వేతనం కల్పించాలని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును మార్చుకోవాలని సూచించారు. లేబర్ కోడ్ను రద్దుచేసి కార్మిక చట్టాలను సాగించాలన్నారు. కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారం చేపట్టిందని కార్మికులు ఏ మాత్రం లబ్ది చేకూరలేదని ఆగ్రహించారు.కార్పొరేట్ ఎజెండాను కార్మికుల హక్కుల ను అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించా లని రాజకీయ వేధింపులు ఆపాలని కార్మికుల సమస్య లను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్‌కు వినతిపత్రం అం దజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంగన్వాడి యువజన నాయకురాలు సుశీల, ఆశా వర్కర్లు యూని యన్ మహబూబ్బీ అంగన్వాడ ీలు, ఆశ కార్యకర్తలు పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మానవహారంగా ఏర్పడ్డ దృశ్యం

# కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి - సిఐటియు నేతలు

కదిరి, జులై 9 ప్రభాతవార్త

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో ఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి కాలేజీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఇందిరాగాంధీ సర్కిల్ మీదుగా వందలాదిమంది కార్మికులు తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జివెల్ నరసింహు లు, సాంబశివ, జగన్‌మోహన్‌లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం 29 కార్మిక ట్టాలను సవరించి లేబర్ కోడ్‌లను సవరించి కార్మిక చట్టాలను కాలరాస్తోందన్నారు. కార్మికుల శ్రమను దోచి కార్పోరేటర్లకు దోచి పెడుతోందన్నారు. వెంటనే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టాలను చేయాలని, స్కీం వర్కర్లకు శాశ్విత ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీ ల్దారుకు అందజేశారు. కార్యక్రమంలో రామ్మోహ న్, బాబ్‌జాన్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సుజా త, లక్ష్మిదేవి, సువర్ణ, రామలక్ష్మమ్మ, ఆశా యూనియన్ నాయకు లు అంజిన మ్మ, మున్సిపల్ యూనియన్ నాయకులు, మహి ళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న సిఐటియు నాయకులు

# అదుపుతప్పి బులోరా వాహనం బోల్తా

నల్లచెరువు జూన్ 9 ప్రభాత వార్త

మండల పరిధిలోని పాత రైల్వే స్టేషన్ సమీపంలో ఎ.న్ హె చ్ 42. జాతీయ రహదారిపై బులోరా వాహనం టైర్ పంచర్ కావడంతో అదుపు తప్పి టమోటా లు తీసుకెళ్తున్న వాహనం బోల్తా పడి సంఘటన బుధవారం చోటుచేసుకుంది అక్కడున్న ప్రజలు తెలిపిన విరాల మేరకు కదిరి మండలం పందులకుంట గ్రామానికి చెందిన రంగారెడ్డి అనే రైతు 200.టమోటా క్రేట్ల తో ములకలచెరువు మండే కి తరలిస్తుండగా నల్లచెరువు పాత రైల్వే స్టేషన్ సమీపంలోకి రాగానే టైర్ పంచర్ అవడంతో టమోటా వాహనం అదుపు తప్పి బోల్తా పడటంతో టమోటాలు చి ల్లా పల్లాగా పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం రైతుకు లక్ష రూపాయలు మేరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

తలుపుల, జులై 09, ప్రభాతవార్త:

తలుపుల మండలం గుండు వారి పల్లి గ్రామానికి చెందిన ఉడుములు కుర్తి అశోక్ కుమార్ కి . 10,00000 రూపాయలు చెక్కును శాసన సభ్యులు కందికుంట ప్రసాద్ మరియు మాజీ సర్పంచ్ మడక రామ్మోహన్, తలుపుల స్థానిక టిడిపి నాయకుడు ప్రధాన కార్యదర్శి జయచంద్ర బాధితుని తండ్రికి చెక్కు అందజ ేశారు, కొడుకు బాగా లేని విషయం బాధితుని తండ్రి మాజి సర్పంచ్ రామ్మోహన్ కు తెలియ జేయడంతో ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఎమ్మెల్యే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కదిరి ఎమ్మెల్యే శ్రీ కందికుంట వెంకట ప్రసాద్ గారు రాసిన లేఖ, ప్రభుత్వం స్పందించి రూ. 10,00,000 రూపాయల చెక్కును అందజేశారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట;

# శ్రావణమాస ఉత్సవాలలో భాగంగా వేలం పాట నిర్వహించిన ఆలయ ఈవో మురళీకృష్ణ



వేలంపాట నిర్వహిస్తున్న ఆలయ అధికారులు



వేలంపాటకు హాజరైన గ్రామ ప్రజలు

నల్లచెరువు జూన్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన శ్రీపాలపాటి దీన్ని ఆంజనేయ స్వామి దేవస్థానం నందు శ్రావణమాస ఉత్స వాలలో భాగంగా బుధవారం ఆలయ ఈవో మురళీకృష్ణ. ఆలయ ఇన్స్పెక్టర్ ప్రసాద్.. ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు . వేలంపాట దారులు 20.000 డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొన్నారు వేలంపాట ప్రారంభించగా రామచంద్ర స్వామి టెంకాయలకు గాను 3. 5000 వేల రూపాయలు వేలం పాట పాడి దక్కించుకు న్నారు.. మిగతా విడిపూలు పులహోరాలు. కుగాను. సూర్య శేఖర్ రెడ్డి 41,000కి వేలం పాట పాడి దక్కించుకున్నారు.. ఈ వేలం పాటలో ఆలయ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

కదిరి, జులై 9 ప్రభాతవార్త

ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు జాతీయ స్థాయి బూత్ లెవెల్ అధికారులకు బుధవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి -ఓటరు నమోదు అధికారి 161 కదిరి) ఆర్డిఓ వివిఎస్ శర్మ హాజరై మాట్లాడుతూ.. అసెంబ్లీ నియోజకవర్గంలోని బూత్ లెవెల్ అధికారులకు వారి విధులపై శిక్షణ, ఓటరు నమోదు, ఓటరు జాబితా నమోదుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక సమ్మరి అవగాహనపై క్షుణ్ణంగా ఆర్డిఓ వివరించారు. ఇంటింటి సర్వేలో నడవడిక, పూర్తి ఓటరు జాబితాపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మురళీకృష్ణ, ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు ఈశ్వర్ ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ రవినాయక్, సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.





శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డిఓ వివిఎస్ శర్మ

# 1వవార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

తాడిపత్రిటౌన్, జూలై 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని 1వవార్డు గాంధీనగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని వార్డు ఇన్‌చార్జ్ మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటూ అలాగే స్థానిక సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఒక ఏడాది లోపే హామీలన్నీ అమలు చేయడం జరుగుతోందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెద్దవడుగూరులో సమ్మె విజయవంతం

పెద్దవడుగూరు, జూలై 9 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, పెంచిన పని గంటలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పెద్దవడుగూరు మం దల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమ్మె విజయవం తమైంది. స్థానిక చిన్నవడుగూరు రోడ్డు నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి గుత్తి రోడ్డు సర్కిల్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి, సిఐటియు మండల కార్యదర్శి ఈశ్వర్‌రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు మద్దిలేటి, అంగన్‌వాడి యూనియన్ నాయకురాళ్లు నాగరాణి, భాగ్యలక్ష్మి, ఆశ యూనియన్ నాయకురాలు కామాక్షి, ఐకెపి మండల అధ్యక్షుడు శివకుమార్, హమాలీ యూనియన్ నాయకులు వీర, సిపిఎం నాయకులు గొద్దలి రాయుడు, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దృశ్యం

# లేబర్ కోడ్లు రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

తాడిపత్రిటౌన్, జూలై 9 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 పాత కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం తాడిపత్రి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఇందులో భాగంగా అంగన్‌వాడి వర్కర్లు, ఆశ వర్కర్లు, సివిల్ సప్లై హమాలీలు, సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికులు, బీడీ కార్మికులు నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ పిల్లర్ సర్కిల్ నుండి ర్యాలీగా బయలుదేరి తహశీ ల్దార్ కార్యాలయం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ జి.ఓబుల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ బిల్లులను ప్రవేశపెట్టి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తోందని విమర్శించారు. అదానీ, అంబానీల వంటి బడా కార్పోరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ కార్మికుల హక్కులను ఖూనీ చేస్తోందన్నారు. టిడిపి, వైసిపి పార్టీలు బిజెపి విధానాలకు వత్తాసు పలుకుతున్నాయని ఎద్దేవా చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో కార్మికులను నడ్డి విరిచేలా శ్రమింపజేసి కార్పోరేట్ శక్తులు లాభపడుతున్నాయని ఆరోపించారు. పాత కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, లేకపోతే రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి, సమాన పనికి సమాన వేతనం కల్పించాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, స్కీం వర్క ర్లను నాల్గవ తరగతి ఉద్యోగు లుగా గుర్తించాలని ఆయన డి మాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు నాయకులు నరసింహారెడ్డి, ఉమాగౌడ్, రమాదేవి, జ్యోతిలత, హనుమంత్‌రెడ్డి, కవిత, కెవిపిఎస్ నాయకులు రామ్మోహన్, అంగన్‌వాడి సెక్టార్ నాయకులు శంకరమ్మ, గోవిందమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు లలిత, రాజేశ్వరి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు శంకర్, సూరి, సత్యసాయి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న దృశ్యం

## నేడు పేరెంట్ టీచర్ మీటింగ్

పుట్లూరు, జూలై 9 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలో గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను మండలంలోని 49 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుందని ఎంఇఒ శ్రీదేవి తెలిపారు. ఈ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు హాజరు కావాలని ఎంఇఒ తెలిపారు.

## రైతులు పంటల బీమాపై అవగాహన కలిగి ఉండాలి

యాడికి, జూలై 9 ప్రభాతవార్త

రైతులు పంటల బీమాపై అవగాహన కలిగి వుండాలని మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోకుండా ప్రభుత్వం రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తోందన్నారు. రైతులు గడువులోపు ఈ బీమాలను తీసుకొని పంట నష్టపోయినప్పుడు ఆర్థికంగా సాయం పొందవచ్చన్నారు. ఈ పథకం క్రింద ఖరీఫ్ కాలంలో సాగు చేయు ఆహార మరియు నూనె గింజల పంటలకు రైతు కట్టాల్సిన ప్రీమియం అతి తక్కువగా 2 శాతం, రబీ పంటకాలానికి రైతు కట్టాల్సిన ప్రీమియం 1.5 శాతం మాత్రమే అన్నారు. వార్షిక వాణిజ్య, ఉద్యాన పంటలకు రైతు కట్టాల్సిన ప్రీమియం 5 శాతం వరకు వుంటుందని మొత్తం ప్రీమియంలో రైతు కట్టగా మిగిలిన ప్రీమియాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరిస్తాయని ఏఒ తెలిపారు.

# సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

పుట్లూరు, జూలై 9 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా సమ్మెలో భాగంగా పుట్లూరు మండల కేంద్రంలోని తహశీ ల్దార్ కార్యాలయం ముందు సిఐటి యు ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన స్కీములో పనిచేసే వారిని రెగ్యులర్ చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, వివిధ స్కీముల్లో పనిచేస్తున్న వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అంగన్వాడి వర్కర్లకు మానసిక ఒత్తిళ్ళకి గురి చేసే యాప్‌లు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడం నిలిపివేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పని గంటలను తక్షణం ఉపసంహరిం చుకోవాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సూరి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దయ్య, రైతు మండల కార్యదర్శి వెంకటచౌదరి, మండల కార్యదర్శి నాగభూషణ్, సిఐటియు మండల కార్యదర్శి రాఘవరెడ్డి, పెద్ద య్య, వీటి కులాయప్ప, ఆదినారాయణ, శ్రీరాములు, మండల సిఐటియు అధ్యక్షులు జై లలిత, సహాయ కార్యదర్శి శశికళ, అధ్యక్షురాలు రమాదేవి, కోశాధికారి అనంతలక్ష్మి, కమిటీ సభ్యులు, అంగన్‌వాడి టీచర్లు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం వద్ద ముందు నిరసన తెలుపుతున్న దృశ్యం

## లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని

పుట్లూరు, జూలై 9 ప్రభాతవార్త

లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పోస్టాఫీస్, బ్యాంకులను బుధవారం బంద్ చేయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి.పెద్దయ్య, సిపిఎం,పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలనే ఉద్దేశ్యంతో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఈ సార్వత్రిక సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా హరించిందన్నారు, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా అమలు జరగడం లేదన్నారు. అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి, కార్మిక చట్టాలను కొనసాగించి లేబర్ కోడ్లను రద్దు చేయాలి, ప్రైవేటీకరణ విధానాలు నిలుపుదల చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి, సుప్రీం కోర్టు సూచన మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజవర్గ అధ్యక్షులు పెద్దిరాజు, ఓబుళపతి, ఓబులేసు, పెద్దయ్య, దేవరాజ్, దావీద్, భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, శ్రీనివాసులు, కులశే ఖర్, నారాయణ, రాజశేఖర్, లక్ష్మన్న, లింగాల ఓబులేసు, ఈశ్వరయ్య, శివ, నౌవ శేఖర, పెద్దన్న, బాలప్ప, చిన్నరంగడు, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

# సమిష్టిగా పనిచేసి పార్టీ గౌరవం నిలబెడదాం

## - తెదేపా మండల పరిశీలకులు వెంకటేశ్వర్లు

పుట్లూరు, జూలై 9 ప్రభాతవార్త

నాయకులు, కార్యకర్తల్లో ఎన్ని విబేధాలున్నా కలసికట్టుగా పనిచేసి పార్టీ గౌరవాన్ని కాపాడుదామని తెలుగుదేశం పార్టీ మండల పరిశీలకులు వెంక టేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని నాయకునిపల్లి గ్రామసమీపంలో బాట సుంకులమ్మ ఆలయం ప్రాంగణంలో మండల కన్వీనర్ బాలరంగయ్య అధ్య క్షతన నూతన గ్రామకమిటీ, మండల కమిటీ లపై కార్యకర్తలు, నాయకులతో కలసి బుధవారం సమావేశం నిర్వం ీంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలు గ్రామ కమిటీ, క్లస్టర్ ఇన్‌చార్జ్, మండల కన్వీనర్ ఎంపికకు ఉత్సాహవంతుల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వీటిని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పరిశీలించి కమిటీలో స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ఎవరైతే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెదేపా మండల పరిశీలకులు వెంకటేశ్వర్లు

## ఎస్‌సి కార్పోరేషన్ ఈడితో సమావేశమైన మాల, మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్లు

తాడిపత్రిటౌన్, జూలై 9 ప్రభాతవార్త

ఎస్‌సి కార్పోరేషన్ ఈడి కుముద ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తో మాల కార్పోరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ, మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్‌లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఎస్‌సి సబ్సిడీ లోన్ల గురించి మరియు ల్యాండ్ పర్చేస్ స్కీం గురించి అలాగే ఎస్‌సి భూముల గురించి ఈడితో చర్చించినట్లు తెలిపారు. అనంతరం కళ్యాణదుర్గం బైపాస్‌లోని కురుగుంట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి. అక్కడ వున్న లోటుపాట్లను డిసిఒతో పాటు ప్రిన్సిపాళ్లతో చర్చించి పిల్లలు ఇబ్బందులు పడకుండా మెరుగైన వసతులు కల్పించాలని పిల్లలకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వసతి గృహంలో ఉన్న ఏర్పాట్లపై వంట రూమ్, పిల్లల స్టడీ హాల్స్, పాఠశాలలోని అన్ని రూములను పరిశీలించారు.



సమావేశమైన కమలమ్మ

# గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు - ఎస్ఐ

పెద్దవడుగూరు, జూలై 9 ప్రభాతవార్త

ఎవరైనా గంజాయి విక్రయించినా కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరించారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు గంజాయి కట్టడిలో భాగంగా ఎస్ఐ ఆంజనేయులు సిబ్బందితో కలిసి బుధవారం హైవేలో వున్న షాపుల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తువ దార్థాలు అమ్మినా, కొనుగోలు చేసి నా, అక్రమ రవాణాకు పాల్పడినా చర్యలు తప్పవన్నారు. ఎక్కడైనా గంజా యి అమ్మకాలు జరుగుతుంటే తమకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలి యచేశారు.



దుకాణంలో తనిఖీ చేస్తున్న ఎస్ఐ ఆంజనేయులు

# ప్రశాంతంగా మొహరం వేడుకలు

పెద్దవడుగూరు, జూలై 9 ప్రభాతవార్త

మండలంలోని అప్పేచెర్ల, మేడిమాకులపల్లి, తెలికి, కొట్టాలపల్లి గ్రామాల్లో బుధవారం మొహరం వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లోని పీర్లచావిడిలో కొలువైన పీర్లను ప్రత్యేకంగా అలంకరించి మేళతాళాల మధ్య పురవీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై చక్కెర చదివింపులు చదివించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం జలధి కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరంగ్రామ పెద్దలు ఎస్ఐ ఆంజనేయులును శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## సిఐటియు ఆధ్వర్యంలో యాడికిలో సమ్మె

యాడికి, జూలై 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ప్రజా సంఘాలతో కలిసి కేంద్ర కార్మిక సంఘం పిలుపు మేరకు సమ్మె నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా తేవడం వల్ల కార్మికులు తమ హక్కులతో పాటు కనీస వేతనాలు ఈఎస్ఐపిఈ వంటి వాటిని కోల్పోవడం జరుగుతు ందన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కార్మికుల కు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యో గులకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని స్కీం వర్కర్లకు ఈఎస్ఐ పరిధిలోకి తీసుకురావాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం ఆపాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అంగన్‌వాడి ఆశ హమాలీ కార్మికులు పిఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యూటీ సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బషీర్‌అహమ్మద్, చేనేత సంఘ రాష్ట్ర కమిటీ మెంబర్ మోహన్, సివిల్ సప్లై హమాలి నాయకులు పెద్దిరాజు, పుల్లయ్య, బాలాంజనేయులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిజయమణి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

తాడిపత్రిటౌన్, జూలై 9 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన విహెచ్‌పి మాజీ సెక్రటరీ డి.బాలకృష్ణ కొన్ని రోజుల క్రితం గండెపోటుతో మృతి చెందారు. దీంతో శ్రీవిజయమణి సేవా ఫౌండేషన్ వారు బాలకృష్ణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ 10 వేల రూపాయల ఆర్థిక స్థాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవిజయమణి సేవా ఫౌండేషన్ చైర్మన్ నిచ్చెనమెట్ల రాధాకృష్ణ, బిజెపి నాయకులు సింగరి లక్ష్మినారాయణ, గంగాధర్, లక్ష్మినారాయణ, రమణ, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## డి.కె.శివకుమార్‌కు సీఎం ఛాన్స్ ఇవ్వకుండా సిద్దరామయ్య కుట్ర - మాజీ మంత్రి బి.శ్రీరాములు ఆరోపణ

బళ్లారి, జూలై09, ప్రభాతవార్త; రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కీలక పాత్ర పోషించిన డి.కె.శివకుమార్‌కు సీఎం ఛాన్స్ ఇవ్వకుండా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుట్ర పన్నుతున్నారని బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బి.శ్రీరాములు ఆరోపించారు. నగరంలోని తన స్వగృహంలో బుధవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు రెండున్నర సంవత్సరాల వ్యవధితో సిద్ధరామయ్య, డి.కె.శివకుమార్‌లు ముఖ్యమంత్రి పదవిలో ఉండాలన్నది తీర్మానం చేసుకున్నారని, అయితే సిద్ధరామయ్య ఐదేళ్లు సీఎం పదవిలో కొనసాగుతానంటూ ప్రకటనలు చేస్తున్నారని, తనకు ఎమ్మెల్యేలందరి మద్దతు లభిస్తున్నదని, తమ అధిష్టానం పెద్దలు కూడా తనకు భరోసా ఇచ్చారని చెబుతుండడం స్వార్థ పూరిత సీఎం రాజకీయానికి నిదర్శనమని ఆరోపించారు. డి.కె.శివకుమార్ ఎనో ్న రోజులుగా సీఎం పదవిపై పెట్టుకున్న ఆశలు కల్లలు చేస్తున్నారని, మరోకవైపు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సైతం సీఎం పీఠంపై కన్నేసి దళితవర్గానికి చెందిన వ్యక్తికి సీఎం పదవి కట్టబెట్టాలన్న యోచన చేస్తున్నట్లు చెప్పారు. జరుగుతున్న రాజకీయ పరిణామాలతో రాష్ట్ర ప్రజల సంక్షేమం కాస్త అటకెక్కిందని తెలిపిన శ్రీరాములు, రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేదు. పార్టీ అంతర్గత విబేధాలతో రోజుకో ట్విస్టులతో కాలయాపన చేస్తున్నారన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఏఐసీసీకి చెందిన ఇన్‌చార్జి సుర్జేవాలా ఎమ్మెల్యేలను పోగు చేసి పరస్పర అభిప్రాయాలు స్వీకరిస్తున్నారని, అయినా ఆయన చేసిందేమిలేదని, చివరికి ఢిల్లీ పెద్దలచే నిర్ణయం ప్రకటిస్తారని చెబుతుండడం హాస్యాస్పదమన్నారు. డి.కె.శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యేందుకు బీజేపీ సభ్యుల మద్దతు తీసుకుంటారని వస్తున్న సమాచారంపై తనకేమీ తెలియదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు విజయేంద్ర దీనిపై స్పష్టం చేస్తారని చెప్పారు. రాష్ట్రంలో జరిగిన వాల్మీకి అభివృద్ధి సంస్థ నిధుల కేసు దర్యాప్తు సీబీఐకి అప్పగించడం స్వాగతిస్తున్నట్లు తెలిపిన శ్రీరాములు, కేసులో అధికారులదే తప్పుగా ఉన్నట్లు చూపుతున్నారు.

06ATP27_06ATP27.qxd 09-07-2025 PM 10:35 Page 1



## నియోజకవర్గ ప్రజల సంక్షేమమే మాధ్యేయం-ఎమ్మెల్యే సతీమణి ఉమాదేవి

### చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

మడకశిర టౌన్ జూలై 9 ప్రభాతవార్త,



ఇంటింటికి తిరిగి కరపత్రాలను ప్రజలకు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి ఉమాదేవి

నియోజకవర్గ ప్రజల సంక్షేమమే నా ధ్యేయమని కూటమి ప్రభుత్వం కృషి వలన సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని మారుతీ నగర్ 17వ వార్డు లో ఇంటింటికి తిరిగి సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్న కరపత్రాలను ఎమ్మెల్యే ఎమ్మెస్‌రాజు సతీమణి ఉమాదేవి ప్రజలకు కరపత్రాలను అందజేసి అభివృద్ధి సంక్షేమం గురించి వారికి ఆమె వివరించారు, ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి మాట్లాడుతూ మారుతీ నగర్ 17వ వార్డులలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మహిళలతో ఆమె కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిసంక్షేమాలను ఇంటింటికితిరిగి ప్రజలకు వివరించామన్నారు.ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రతీ వార్డును మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యంగా త్రాగునీరు, రోడ్లు, వీధిలైట్లు,విద్యుత్ స్తంభాలు.వాటిపై సత్వర చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. తెదేపా సీనియర్ నాయకులు మాధవరాజు. ఓబులేష్. ఆపద్ధర్మ చైర్పర్సన్ వెంకట లక్ష్మమ్మ. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రాధమ్మ రాజు. కౌన్సిలర్లు నరసింహారాజు. సుభద్ర నాగేంద్ర. మేఘన రమేష్. ఉమాశంకర్. విక్రమ్. ఆసుపత్రి కమిటీ సభ్యుడు డాక్టర్‌కృష్ణమూర్తి. మాజీ కౌన్సిలర్ నారాయణప్ప.పట్టణ అధ్యక్షుడు నాగరాజు.కార్యదర్శి తిమ్మరాజు, పుల్లయ్య, క్లస్టర్ ఇన్చార్జులు, భూత్ ఇన్చార్జులు. మెప్మా ఆర్పీలు శకుంతలమ్మ, అఖిలమ్మ, శ్రీదేవి.శాంతమ్మ, శివమ్మ.నాగరత్నమ్మ, భాను, లక్ష్మి, మహిళ నాయకురాలు వరలక్ష్మి, నాగలక్ష్మి,రాధా, శ్యామల, సచివాలయ సిబ్బంది రవి. కవిత. మహిళా పోలీస్.తెదేపా నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

అగళి, జులై 9 ప్రభాతవార్త



కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను కరపత్రాల ద్వారా ఇంటింటికీ వివరించడంతోపాటు చేయబోయే పనులను గురించి ఇంటింటికీ వివరిస్తున్నారు. కరిదాసన పల్లి గ్రామంలో రవికుమార్, బూతరాజుతోపాటు అల్లికెర గురునాథ్, రాజ్‌గోపాల్, అల్లికెర స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పనులు కార్యక్రమాన్ని వివరిస్తూ ముందుకెళ్తున్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష చేస్తున్న జడ్పిటిసి, ఎంపిడిఓ

అగళి, జులై 9 ప్రభాతవార్త



సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

జడ్పిటిసి అధ్యక్షతన మండల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్‌తో మండలంలో డ్రైనేజీలు, ఇంకుడు గుంతల నిర్మాణాలతోపాటు తాగునీనటి సమస్యలు నెలకొన్న గ్రామాల్లో బోర్లు తవ్వించడం, తవ్వించిన వాటికి వాటర్ పంపు సెట్లు ఏర్పాటు చేయడం, విద్యుత్ సౌకర్యం కల్పించడం లాంటి విషయాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహజంచారు. మండల కేంద్రంలో రోడ్లపై మురికి నీరు చల్లడం, చత్తాచదారాన్ని వేయడం మానుకోవాలని, ప్రజలు డ్రైనేజీ నిర్మాణానికి సహకరించాలి లేదా, ఇళ్ల ముందు ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని నాయకులు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు కుమార స్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, ఏపిఓ మంజునాథ్, నాయకులు రవికుమార్ తదితరులు ఉన్నారు.

## కార్మికుల రక్షణ చట్టాలు కుదింపు మానుకోవాలి



ఏటీఎం సర్కిల్లో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు

వజ్రకరూరు జూలై 9 ప్రభాతవార్త

కార్మికులకు రక్షణ చట్టాలు కుదింపును కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని అంగన్వాడి కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. కార్మిక హక్కుల పరిరక్షణకై కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారంమండలకేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి,కార్మికులతో కలిసి సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటీఎం సర్కిల్ నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఏటీఎం సర్కిల్లో మానవహారంగా ఏర్పడి ప్రసంగించారు. నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తూ, కార్పొరేట్ల సేవలో తేలియాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే విధానాలను అవలంబిస్తోందన్నారు.దేశంలోని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందని ఇది కార్మికుల హక్కులకు ప్రమాదకరమని తక్షణమే వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, స్కీం వర్గాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించడం మానుకోవాలన్నారు. స్మార్ట్ మీటర్ల బిగింపు కార్యక్రమాన్ని ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విరుపాక్షి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బెంజిమెన్ సురేష్ సిఐటియు నాయకులు అంజి అంగన్వాడి కార్యకర్తలు సువర్ణ, హెలీనా రాణి, నాగమణి, జానకి, మధ్యాహ్న భోజనం కార్మికురాలు రంగమ్మ, హమాలీ యూనియన్ నాయకులు పెద్దన్న వెంకటేశు, షేక్షావలి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## రైతులు పంటల భీమాను నమోదు చేసుకోండి

అమరాపురం జూలై 9 ప్రభాతవార్త



పొలం పిలుస్తోంది కార్యక్రమం దృశ్యం

మండల పరిధిలోని మద్దనకుంట మరియు అమరాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగుచేసిన పంట పొలాలను వ్యవసాయ అధికారి మరియు సిబ్బంది పరిశీలించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వేరుశెనగ పంట జులై నెల ఆఖరు వరకు సాగు చేయవచ్చని తెలిపారు. మంచి పదునైన వర్షంపడితేనే విత్తనం వేసుకావాలన్నారు. అరకొర తేమకు విత్తుకుంటే మొలకశాతం తగ్గుతుందనారు. అలాగే పంటల భీమాపై రైతులకు అవగాహన కల్పించారు. సత్య సాయి జిల్లాలో వాతావరణ ఆధారిత భీమాలో వేరుశనగ, ప్రత్తి, దానిమ్మ, టమోటా మరియు చీనీ పంటలు అమలవుతున్నట్లు ఆయన తెలిపారు. బ్యాంకులో పంట రుణాలు తీసుకున్న రైతులు జులై 15 వ తేదీలోపు బ్యాంకు అధికారులను సంప్రదించి పంటల భీమా చేసుకావాలన్నారు. పంట రుణాలు తీసుకొని వారు మీ సేవా కేంద్రంలో గాని నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ గాని నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా క్రింద జిల్లా యూనిట్ గా రాగి, ఆముదం మండల స్థాయి యూనిట్ గా వరి మరియు మొక్కజొన్న, గ్రామ స్థాయి యూనిట్ గా కంది పంటను పరిగణించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అమర్నాథ్ రెడ్డి, రైతుసేవాకేంద్రం మహాలక్ష్మి మరియురైతులకు పాల్గొన్నారు

## కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి...!

### నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేయాలంటూ ధర్మవరంలో నిరసన ర్యాలీ.

ధర్మవరం, జూలై 9(ప్రభాతవార్త)



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం, సీఐటీయూ, రైతుసంఘం నాయకులు

దేశ వ్యాప్తంగా కార్మికులకు నష్టం కల్గించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మవరం పట్టణం సీఐటీయూ ఆద్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సీఐటీయూ, సీపీఎం, రైతుసంఘం నాయకులతోపాటు అంగన్వాడీ కార్యకర్తలు పట్టణ ప్రధాన కూడళ్లలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు, రైతుసంఘం జిల్లా ప్రదానకార్యదర్శి జంగాలపల్లి పెద్దన్నలు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యధోరణిలో వ్యవహరిస్తుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులకు సం క్షేమపథకాలు అమలుచేయాలని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రవేటు పరం చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైల్వే, బీఎస్ఎన్ఎల్, పోస్టల్, ఎల్బీసీ, బ్యాం కింగ్, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలన్నారు. సత్యసాయిజిల్లా వాటర్ వర్క్స్ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారుతి, కార్మికులు బొగ్గునాగరాజు, జయ, అనిల్, బాబు, శ్రీనివాసులు, నరసింహులు కోటి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం సీఐటీయూ అంగన్వాడి ప్రాజెక్టు కమిటీ రద్దు

ధర్మవరం,జూలై9(ప్రభాతవార్త)



సిఐటియు కార్యాలయంలో చర్చిస్తున్న నాయకులు, కమిటీ సభ్యులు

ధర్మవరం అంగన్వాడీ ప్రాజెక్ట్ కమిటీని సి ఐ టి యు కార్యలయంలో రద్దు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న సిఐటియు మండల కన్వీనర్ జె వి రమణ కో కన్వీనర్ గి. అయుబ్ ఖాన్ మాట్లాడుతూ ధర్మవరంలోని అంగన్వాడి ప్రాజెక్టు కమిటీని కొన్ని అనివార్య కారణాల వలన జిల్లా కమిటీ స్థానిక కమిటీ చర్చించి రద్దు చేస్తున్నామని ముఖ్యంగా ప్రస్తుతం కొనసాగుతున్న అధ్యక్ష కార్యదర్శులు అదే విధంగా సెక్టార్ లీడర్ల కమిటీని రద్దు చేస్తూ త్వరలోనే నూతన ప్రాజెక్టు కమిటీని సిఐటియు ఆధ్వర్యంలో ప్రకటిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ, హైదర్ వలీ, డి .చంద్రకళ ,గంగ రత్న, గోవిందమ్మ ,వేదవతి, అరుణ యాదవ్ వీధి సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో విరబూసిన అరుదైన బ్రహ్మకమలాలు

ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త



కురుబ వీరన్న ఇంట్లో విరబూసిన బ్రహ్మ కమలాలు

ఉరవకొండ పట్టణంలోని 10వ వార్డు పాత స్టేట్ బ్యాంకు భవనం సమీపంలో నివాసముంటున్న కురుబ వీరన్న ఇంట్లో బుధవారం తెల్లవారుజామున అరుదైన 5 బ్రహ్మ కమలాలు విరబూసాయి. ఏడాదికి ఒకసారి వికసించే బ్రహ్మకమలాలు విరమూసిన వెంటనే ఇంటి యజమానులు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మకమలాలపై బ్రహ్మదేవుడు కూర్చుని ఉంటాడని చెబుతారు. అరుదుగా ఏడాదికొకసారి విరబూసే బ్రహ్మకమాలాలు ఇదివరకు హిమాలయా పర్వతాల్లో అరుదుగా లభించిన మొక్క కాగా అది కాలక్రమేనా ప్రతి ఇంటి ఆవరణంలోనూ పెంచడం జరుగుతూ వస్తోంది. ఈ మొక్కపై ఆకులే పువ్వుగా రూపాంతరం చెందుతాయన్నది తెలిసిందే.

## కాశీంస్వామికి జార్తాల్ వేడుకలు

బత్తలపల్లి, జూలై 9 ప్రభాతవార్త



భక్తులకు కాశీంస్వామిని చివరి దర్శనం గావిస్తున్న ముజావర్లు

మొహర్రం వేడుకల అనంతరం రెండురోజులకు పెద్దకాశీంస్వామికి నిర్వహించే జార్తాల్ వేడుకలను బత్తలపల్లి, పోట్లమర్రి గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ రెండు గ్రామాల్లో సోమవారం, మంగళవారం జల్దీ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం పీర్లమకాన్ వద్ద స్వాములకు ప్రత్యేక చదివింపులు గావించారు. దీంతో తమ ఇష్టదైవమైన బత్తలపల్లి పెద్ద కాశీంస్వామి చివరి దర్శనం చేసుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు చక్కెర చదివించుకున్నారు. చివరి దర్శనం అనంతరం పీర్లను పెట్టెలో భద్రపరిచారు. ముజావర్లు మహబూబ్బాషా, కాశీంపీరా, పక్రుద్దీన్, కాశీంవలిలు ఖాశీంస్వామికి ప్రత్యేక ప్రార్థనలు ఆనంతరం ఆలయంలోని ఆటకమీద భద్రపరిచారు. దీంతో గత రెండు వారాలుగా జరుగుతున్న వేడుకలకు ముగింపు పలికినట్లయింది. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15లోగా పంటల బీమా కోసం నమోదు చేసుకోండి

### -బూదగవి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏవో బి.రామకృష్ణుడు

ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త



పొలం పిలుస్తోంది కార్యక్రమం దృశ్యం

రైతులు దిగుబడి ఆధారిత బీమా కోసం పంటలకు ఈనెల 15వ తేదీ లోగా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు సూచించారు. మండల పరిధిలోని బూదగవి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో బి.రామకృష్ణుడు మాట్లాడుతూ పంటల బీమాపై రైతులకు అవగాహన కల్పించారు. మండలం యూనిట్‌గా వాతావరణ బీమా సౌకర్యం ఉంటుందని పత్తికు 1140 రూపాయలు, వేరుశెనగకు 640 రూపాయలు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. పంట కోత ప్రయోగాల ద్వారా వాస్తవ దిగుబడిని లెక్కించి గత 7 సంవత్సరాల సగటు ఆధారంగా దిగుబడి తగ్గిన సమయంలో బీమా వర్తింపజేయడం జరుగుతుందన్నారు. వేరుశెనగ పంట పొలాన్ని సందర్శించి 60 రోజుల వ్యవధిగల పంటకు శెనగపచ్చ పురుగు, లద్దెపురుగు ఆశించినవని, పచ్చదోమ సోకిందని, అక్కడక్కడ జింకు, ఐరాన్, బోరాన్ లోపం కూడా ఉందని వీటి నివారణకుగాను దశపర్ని ద్రావణంను తయారు చేసుకొని పంటపై పిచికారి చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌కే సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్

### -గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు డాక్టర్ వెంకటేష్‌నాయక్

ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త



ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం దృశ్యం

మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో బుధవారం సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం జరిగిందని డాక్టర్ వెంకటేష్ నాయక్ సిబ్బందితో కలిసి గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్‌వెంకటేష్‌నాయక్, సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు సంతులిత పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అప్పుడే పట్టబోయేపిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం, భ్రూణహత్యలకు పాల్పడటం చట్టరీత్యా నేరమని ఇందుకు జైలు శిక్ష ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, సీహెచ్‌వోలు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి



బత్తలపల్లి కూడలిలో నినాదాలు చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

బత్తలపల్లి, జూలై 9 ప్రభాతవార్త

కార్మికులకు కంటగింపుగా మారిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయడంతో పాటు కార్మికులకు కనీస వేతన చట్టం అమలు పరచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వాసంతి, సీపీఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, సీఐటీయు మండల కన్వీనర్ నరసింహులు పేర్కొన్నారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటియుసి, సిఐటియు, సీపీఐ అనుబంధ సంస్థలైన కార్మిక సంఘాలతో బత్తలపల్లిలో ర్యాలీ నిర్వహించి, నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా నిల్చుకొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు కంటగింపుగా మారిన నాలుగు కోడ్లను వెంటనే రద్దు చేయాలని, రైతుల బ్యాంకు రుణాలను రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, ఆశా వర్కర్లుకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి గోగుల సన్నపెద్దన్న, వ్యవసాయ కార్మిక "సంఘం మండల కార్యదర్శి బత్తల నాగభూషణ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సాకే రామకృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్ సత్యప్ప, సీపీఐ కార్యవర్గ సభ్యులు హమాలి వెంకటేష్.. వెంకటరాముడు, నారాయణ, రాందాసు, సత్యమయ్య, ప్రభావతి, అంగన్వాడీ టీచర్లు మాదవి, పుష్పలత, పార్వతి, రజిత, వసంత తదితరులు పాల్గొన్నారు.

## బాల్యంలో గర్భధారణ ప్రాణంతకం

వజ్రకరూరు జూలై 9 ప్రభాతవార్త



గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సర్దార్ వలీ

బాల్యంలో గర్భధారణ ప్రాణాంతకం అని వైద్యుడు సర్దార్ వలి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బుధవారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష కార్యక్రమం వైద్య అధికారి డాక్టర్ సర్దార్ వలి డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వివరాలు నమోదు చేశారు. గర్భవతులకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, చేయించుకోవలసిన పరీక్షలు గురించి వారికి వివరించారు. నాణ్యమైన ప్రసవ సంరక్షణను అందించడమే పీఎం ఎస్ఎంఎ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఎంపీహెచ్ఈఓ గురుప్రసాద్, సూపర్వైజర్ నాగ శంకర్, సుశీలమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ లలిత , ఏఎన్ఎంలు సుకన్య, ఎం.ఎల్.హెచ్.పీలు, అమృత, సుదమాధురి, అనురాధ, నిర్మల, భారతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన గ్రంథాలయ జిల్లా కార్యదర్శి పి రమ

రొద్దం. జులై 9 ప్రభాతవార్త



గ్రంథాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న పి రమ

మండల కేంద్రమైన రొద్దం గ్రంథాలయ సంస్థను బుధవారం జిల్లా కార్యదర్శి పి రమ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రికార్డులను రోజువారి పత్రికలు బుక్స్ రిజిస్టర్ ను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసింది అదే విధంగా గ్రంథాలయ సెస్సు ను వసూలు చేయాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి హెచ్ నాగరాజు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ఒక ఏడాది పూర్తి...!

### ధర్మవరంలో మంత్రి సత్య కుమార్ మూడు రోజులపాటు పాదయాత్ర...!



మంత్రి సత్య కుమార్ యాదవ్ ఫైల్ ఫోటో

ధర్మవరం,జులై9(ప్రభాతవార్త)

ధర్మవరం పట్టణంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మూడు రోజుల పాదయాత్ర చేపడుతున్నట్లు మంత్రి వ్యక్తిగత కార్యదర్శి హరీష్ పేర్కొన్నారు. 2024 జూన్ 4న ధర్మవరం శాసనసభ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధించి, ఆపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సత్యకుమార్ యాదవ్ పాలనకు ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా, మంత్రి ప్రజల మధ్య నడుస్తూ, ప్రజల ప్రతి సమస్యను వింటూ మూడు రోజుల పాదయాత్ర నిర్వహించబోతున్నారని మంత్రి వ్యక్తిగత కార్యదర్శి హరీష్ తెలిపారు.ఈ పాదయాత్ర జూలై 11వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు తిక్కస్వామి నగర్‌లోని శివాలయం వద్ద నుంచి ప్రారంభమవుతుందని. శుక్రవారం, శనివారం, ఆదివారం మూడు రోజుల పాటు పట్టణంలోని పలు వార్డుల్లో మంత్రి స్వయంగా పాదయాత్ర చేస్తూ ప్రజలను కలిసి, వారి అభిప్రాయాలను స్వీకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గతఏడాదికాలంలో చేపట్టినఅభివృద్ధి కార్యక్రమాలు, ఇప్పటికే ప్రారంభమైన ప్రాజెక్టులు, అలాగే రాబోయే ప్రణాళికలపై ప్రజలకు వివరాలు అందజేయనున్నారని ఆయన తెలిపారు. ధర్మవరం అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమైందన్న విశ్వాసంతో ప్రతి వీధిని, ప్రతి ఇంటిని తన సొంతంగా భావిస్తూ మంత్రి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకోనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలందరినీ ఆహ్వానిస్తున్నామని, మీ సమస్యను నేరుగా మంత్రివారికి తెలియజేసే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని హరీష్ తెలిపారు.

## వైసీపీ చేయలేని అభివృద్ధి మేము చేసి చూపిస్తున్నాం

### కందుకూర్లపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

రొద్దం. జులై 9 ప్రభాతవార్త.



సుపరిపాలనతొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు.

రాష్ట్రం కష్ట కాలంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి బాటలో తీసుకుపోవడం జరుగుతుందని గత ఐదు సంవత్సరాల కాలంలో వైసీపీ చేయలేని అభివృద్ధి మేము చేసి చూపిస్తున్నామని సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో తెదేపా నాయకులు ఇంటింటికి వెళ్లి తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా తెదేపా నాయకులు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా ఎవరికైనా సంక్షేమ పథకాలు చేరకపోతే మా దృష్టికి తీసుకురావాలన్నారు రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో పాటు మరింత అభివృద్ధి జరుగుతుందని ఎన్నో దశబ్దల కాలం నుండి గ్రామానికి దారి లేక ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని మంచి దారి ఏర్పాటు చేసిందని మనందరం మంత్రి సవితకు రుణపడి ఉండాలని అంతేకాకుండా రాబోవు రోజుల్లో కలిసికట్టుగా పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోదామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణప్ప చంద్రమోళి చిన్నప్పయ్య అశ్వర్థ నారాయణ క్లస్టర్ ఇంచార్జ్ సిద్ధన్న డీలర్ ఉమాశంకర్ మాజీ ఎంపిటిసి హనుమన్న రామాంజనేయులు రాజప్ప హనుమంత రాయుడు కే ఎల్ క్రిష్టప్ప ఆంజనేయులు నారాయణప్ప తదితరులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం,

### కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛ భారత్ చేపట్టిన విద్యార్థులు ఉపాధ్యాయులు

తాడిమర్రి జూలై 9 (ప్రభాతవార్త)



కళాశాల ఆవరణంలో స్వచ్ఛభారత్ చేపడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మండల పరిధిలోని వేండి వేంకలవల్లి సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు ( గురువారం) విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందులో భాగంగా ప్రతి విద్యార్థి గురించి వారి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించేలా ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల మైదానంలో విద్యార్థులు మరియు కళాశాల ఉపాధ్యాయులు కలిసి స్వచ్ఛభారత్, మరియు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రైవేట్ కళాశాలలకు దీటుగా విద్యను బోధించడంతోపాటు వారికి అనేక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో లెక్చరర్లు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సార్వత్రిక సమ్మెలో కార్మికులు

గుడిబండ జులై 09 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో కార్మిక సంఘాలు బంద్ ను నిర్వహించాయి. ఈ సందర్భంగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ గా వెళ్లి బస్టాండు లో మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి, ఆశ కార్యకర్తలు యానిమేటర్లతో వెట్టి చాకిరిచేయించుకుని చాలీచాలని వేతనాలు ఇచ్చి వారి జీవితాలతో చెలగటమాడుతున్నాయని ఇది ఎంత మాత్రం సమంజసం కాదని,అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని, ఐసిడిఎస్ ప్రాజెక్టు బడ్జెట్ ను పెంచాలని,అన్ని యాప్ లను కలిపి ఒక యాప్‌గా అనుసంధించాలని,పెన్షన్,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ కార్యదర్శి మహాదేవమ్మ,కోశాధికారి లక్ష్మీదేవి, ఆశ కార్యకర్తల యూనియన్ నాయకులు అంజమ్మ,లక్ష్మమ్మ, వెలుగు యానిమేటర్ల యూనియన్ నాయకులు గంగభూషణ్,సుజాత,సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తోయువకుడు మృతి !

అమరాపురం జులై 9 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం నందు పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న కాలోని నందు చింత చెట్టులో ఉన్న తేనె పట్టును బుధవారం రాత్రి 8 గంటల సమయంలో పీకడానికి ఇనుప కడ్డీనివాడి ప్రమాదవశాత్తు కరెంటు తీగలకు తగిలి తిప్పేష్ 35 సంవత్సరాలు అనే యువకుడు విద్యుత్ షాకుతో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఇదే సందర్భంగా దాసరి గిరీష్, దాసరి మంజునాథ్ అనేవారు కూడా గాయాల పాలైనట్లు సమాచారం. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. దీనిపై పోలీసులను సమాచారం అడగగా ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలియజేశారు.

# నూతన సింగిల్ విండో అధ్యక్షునికి ఘన సన్మానం



సన్మానం చేస్తున్న దృశ్యం

**అగళి, జులై 9 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీకి అహర్నిశలు కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషజ చేసిన అతని సేవలను గుర్తించి మాజీ కన్వీనర్ కుమారస్వామిని కొత్తగా సింగిల్ విండో అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌తోపాటు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆశీస్సులతో సింగిల్ విండో అధ్యక్షునిగా ఎన్నికైనట్లు వారు తెలిపారు. వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కుమారస్వామిని క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్‌ను మాజీ మండల ప్రధాన కార్యదర్శి, డీలర్ రాజన్న, డీలర్ రామన్న, మంజునాథ్, టీడీపీ నాయకులు కరియన్న, గ్యాస్ కరియన్న, ఏటిఎం కరియన్న, మల్లేష్, మాజీ సర్పంచు లింగన్న, శిగనాగప్ప, ప్రకాష్, తదితరులు శాలువాతో పూలమాలలతో నూతన సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామిని, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్‌ను సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరంతరం రైతుల సేవకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## సమస్యలను పరిష్కరించాలని నిరసన

**అగళి, జులై 9 ప్రభాతవార్త**



నిరసన వ్యక్తం చేస్తున్న ఆశా వర్కర్లు

దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ఆశా వర్కర్లు మండల కేంద్రమైన అగళిలో నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని తహశీల్దారు సుబ్బారావుకు వినతిపత్రం అందజేశారు. ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనం నెలకు 26వేలు ఇవ్వాలని, కమ్యునిటీ హెల్త్ వర్కర్స్‌ను ఆశాలుగా మార్పు చేయాలని ఒప్పంద జీవోను విడుదల చేయాలని, నియామకాలను ప్రభుత్వం చేపట్టాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలన్న డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దారుకు అందజేశారు.

## నర్సాంబూదిలో పొలం పిలుస్తోంది

**అగళి, జులై 9 ప్రభాతవార్త**



రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నర్సాంబూది బ్రాహ్మణపల్లి, కసాపురం, గ్యారగొండనపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుల గురించి వ్యవసాయ అధికారి నాగరాజు మాట్లాడుతూ.. పంటల భీమా, విత్తన శుద్ధి కౌలు కార్డులు, పంట నమోదు గురించి రైతులకు వివరించారు. పత్తి, వేరుశనగ, వక్క, కూరగాయలు, పూలపంటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఆ పంటల్లో పాటించాల్సిన నూతన యాజమాన్య పద్దతులను గురించి వివరించారు.

# అంగన్వాడీ సమస్యలను తక్షణం పరిష్కరించాలి

**అమరాపురం జులై 9 ప్రభాతవార్త**



సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడి వర్కర్లు

మండల కేంద్రం లో అంగనవాడి వర్కర్లు ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్ల యూనియన్ సిఐటి యు ఆధ్వర్యంలో బుధవారం మండ లంలోని అంగన్వాడీ వర్కర్లు, మినీ ,అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు మరియు కార్మికులు సమ్మె నిర్వహించారు. బస్టాండ్ లో మానవహారం ఏర్పడి తమ న్యాయమైన డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం పరిష్కరించాలని నినాదాలు చేశారు. సిఐటియు నాయకులు మహబూబ్ ఖాన్ మరియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ గుడిబండ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఆర్. నాగమణి, మండల అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు కె.అనసూయ,ఆశ వర్కర్లు సంఘం లీడర్లు మంజుల, హనుమక్క, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అమరాపురం మండల కేంద్రంలో సమ్మె నిర్వహించినట్లు ప్రభుత్వాలు తక్షణం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ రామాంజనేయులు బందోబస్తు నిర్వహించారు.

# గురు పూర్ణిమ మహోత్సవ వేడుకలను జయప్రదం చేయండి..

**భక్తులకు షిరిడి సాయిబాబా సేవాసమితి కమిటీ సూచన...**

**ధర్మవరం రూరల్ జూలై 9 ప్రభాతవార్త**



పట్టణములోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో వెలిసిన షిరిడి సాయిబాబా దేవాలయంలో 10వ తేదీ నుండి 11వ తేదీ వరకు రెండు రోజులు పాటు గురు పూర్ణిమ మహోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని షిరిడి సాయి బాబా సేవా సమితి అధ్యక్షులు వీరనారాయణ, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, కార్యదర్శి రామలింగయ్య, ఉప కార్యదర్శి నాయుడు, కోశాధికారి సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్య ప్రకాష్ లు భక్తులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గురు పూర్ణిమ వేడుకలను కమిటీ, భక్తాదులు, దాతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ క్రమంలో భాగంగానే . 10 తేదీ న కాకడ హారతి ,అభిషేకం, అఖండ సాయి నామ సంకీర్తన, సత్యనారాయణ స్వామి వ్రతము, బాబా పాద నమస్కారం తో పాటు పవళింపు సేవ అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. 11వ తేదీన కాకడ హారతి, అభిషేకం, బాబాకు లక్ష కుసుమార్చన ధూప్ హారతి, సేజ రతి అనే కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురు పూర్ణిమ వేడుకలకు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

**- మండల వ్యవసాయాధికారిని డి.లీనా వసుంధర**

**గుంతకల్లు, జూలై 9 ప్రభాతవార్త**



పంట సాగుపై రైతుకు సూచనలు ఇస్తున్న వ్యవసాయాధికారిని వసుంధర

రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని మండల వ్యవసాయాధికారిని డి.లీనా వసుంధర అన్నారు. బుధవారం మండలంలోని అయ్యవారిపల్లి, నాగసముద్రం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంతో పంటలు సాగు చేసుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ప్రధానంగా పంటల ఎదుగుదల సమయంలో వేరు పురుగు, ఆకుముడుతతో పాటు పలు రకాలు తెగుళ్ల వస్తాయని, అధికారుల సలహాలు పాటించి వాటిని నివారించాలని పేర్కొన్నారు. అలాగే పంటల బీమాపై అవగాహన కల్పించారు. వాతావరణ ఆధారిత బీమాకు జూలై 15, పిఎంఎఫ్ బై బీమాకు జూలై 31 ఆఖరి గడువు అని, రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రైతులు విత్తన శుద్ధి పాటించాలి

**- ఏడిఏ వెంకటరాముడు**



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గుత్తి, జూలై 9 ప్రభాతవార్త**

ఖరీఫ్ సీజన్‌లో రైతులు ప్రతి ఒక్కరూ విత్తన శుద్ధి పాటించాలని, భూసార పరీక్షల నివేదిక మేరకు ఎరువులు వినియోగించాలని ఏడిఏ వెంకటరాముడు, శాస్త్రవేత్త కోనేరు లక్ష్మణులు సూచించారు. మండలంలోని ఊబిచర్ల గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మేరకు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల15లోగా ప్రతిరైతు క్రాఫ్‌ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకం మేరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తాక్‌అహ్మద్, అజయ్, సాగర్, రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి - సిఐటియు

**లేపాక్షి, జులై 9 ప్రభాతవార్త**



నిరసన తెలుపుతున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని మండల కేంద్రమైన లేపాక్షిలో సిఐటియు అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడుతూ 8 గంటల పని దినాల వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం 12 గంటలకు పెంచే ప్రయత్నం చేస్తోందన్నారు. వాటిని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నట్టు కార్మిక సంఘాలు పేర్కొన్నాయి. అసంఘటిత కార్మికుల కోసం ప్రత్యేక చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. బ్యాంకులు ప్రైవేటీకరణ చేయడానికి కార్మిక సంఘాలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. బ్యాంకు ఉద్యోగులు కూడా సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్పోరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం లాభాలు చేకూర్చే విధంగా ప్రయత్నిస్తున్నట్టు కార్మిక సంఘం నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి, ఆశ, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయంలో ధూపదీప నైవేద్యాలకు రూ.2 లక్షల చెక్కు అందజేత



ఆలయ ఇఒకు చెక్కు అందచేస్తున్న అన్నదాన కమిటీ సభ్యులు

**లేపాక్షి, జులై 9 ప్రభాతవార్త**

లేపాక్షి శ్రీవీరభద్రస్వామి ఆలయంలో స్వామివార్లకు ఏడాది పొడవునా ధూపదీప నైవేద్యాలకు అన్నదాన కమిటీ సభ్యులు 2 లక్షల రూపాయల చెక్కును బుధవారం ఆలయ ఇఒ నరసింహమూర్తికి అందచేశారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కమిటీ సభ్యులు ధూపదీప నైవేద్యాలకు 2 లక్షలు, ఉత్సవాలకు ఒక లక్ష రూపాయలు ఇస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం కమిటీసభ్యులు రాంప్రసాద్,రవీంద్రనాథ్, అంజనరెడ్డి, రామాంజనేయులు, వీరన్న, ఆనంద్‌రెడ్డి తదితరులు ఆలయ ఇఒ నరసింహమూర్తికి 2లక్షలరూపాయల చెక్కును అందచేశారు. ఈ 2 లక్షలను కేవలం ధూప దీప నైవేద్యాలకు మాత్రమే వినియోగించాలని సూచించారు.

## ముగిసిన ఆశ వర్కర్ ఇంటర్వ్యూలు

**తాడిమర్రి జూలై 9 (ప్రభాతవార్త)**



ఆశ వర్కర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న డాక్టర్ హరిత

మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం స్థానిక ప్రభుత్వా సుపత్రిలో డాక్టర్ హరిత ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు ఆశా వర్కర్ పోస్టుకు ముగ్గురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని దరఖాస్తు చేసుకున్న ముగ్గురి అభ్యర్థుల అర్హతలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కు అందజేయడం జరుగుతుందని అందులో అర్హులైన అభ్యర్థిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లలిత కుమారి, పీహెచ్ ఎన్ లక్ష్మీదేవి, హెల్త్ సూపర్వైజర్ రామ్ కుమార్, ఏఎన్ఎం లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విత్తన కందుల పంపిణీ



కందులను పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

**వజ్రకరూరు, జూలై 9 ప్రభాతవార్త**

జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం (ఎన్ ఎఫ్ ఎస్ ఎం) కింద బుధవారం మండల కేంద్రంలోని ఆర్ ఎస్ కే లో వ్యవసాయ అధికారి మధుకర్ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు గ్రామ సర్పంచ్ మోనాలిసా ఆధ్వర్యంలో రైతులకు ఉచిత విత్తన కందుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వర్షా బావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలన్నారు. పెట్టుబడి తక్కువ కలిగిన అలసందలు విలువ పెసర జొన్న రాగులు కొర్రలు వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అనంతరం పొలంపిస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం ఆర్ఎస్కె లో ఎల్ ఆర్ జి 52, ఎల్ ఆర్ జి 105 రకాలు అందుబాటులో ఉన్నాయి అన్నారు. నాలుగు కేజీల విత్తనం కంది బ్యాగును రైతులకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చేస్తున్న పథకాలు వైకాపానాయకులకు కనబడవా?

**టిడిపి యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్**

**అమరాపురం జూలై 9 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న యువ నాయకుడు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు వైకాపా నాయకులకు కనబడవా? అని మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అని పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోకూటమి ప్రభుత్వం రైతులకు వంద రూపాయలకే వారసత్వ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని సచివాలయంలో ప్రారంభించడం ఎంతోమంది నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రస్తుతం దేశంలోని 10 ఎకరాలు కలిగిన ఎస్సీ రైతులకు 100 శాతం సబ్సిడీతో డ్రిప్పు స్పింగ్ కలర్లను, ఓసి బీసీలకు 90 సబ్సిడీతో డ్రిప్ సౌకర్యాన్ని కల్పించడం ఎంతోమంది రైతులకు మేలు చేకూరుతుందన్నారు. రాయలసీమ ప్రాంతాల జిల్లాలో రైతులు బిందు సేద్యం లేనిదే పంటలు పండలేని దుస్థితి నెలకొన్న తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ఈ విషయాన్ని వైకాపా నాయకులు గమనించాలని ఆయన పేర్కొన్నారు. ఏడాదిలోపే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన విషయం తెలుసుకోవాలని వైకాపా నాయకులకు హితవు పలికారు.

## నేడు శ్రీ సద్గురు అన్వరానంద బాబా ఆశ్రమంలో గురు పౌర్ణమి వేడుకలు

**కళ్యాణదుర్గం,జూలై 9 ప్రభాతవార్త :**

కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ సద్గురు అన్వరానంద బాబా గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి, ఆశ్రమ ప్రాంగణాన్ని ముత్యాల ముగ్గులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. గురు పౌర్ణమి సందర్భంగా గురువారం ఆశ్రమంలో పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మమతమ్మ అమ్మవారి అమృత ఆస్తాలతో గురు పౌర్ణమి వేడుకలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం సాయంత్రం బాబా చిత్రపటాన్ని వివిధ పుష్పాలతో పూలహారాలతో ప్రత్యేక వేదిక పైన గురుపూజోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురు పూజా కార్యక్రమాన్ని తిలకించేందుకు ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు విశేషంగా తరలివస్తున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక ఉచితబోధన వసతిని కల్పించారు.

## వైకాపా పార్టీ బలోపేతానికి కృషి చేయండి

**వైకాపా పరిశీలకులు రమేష్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్ రెడ్డి

**గుడిబండ జులై 09 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాళ్ళపల్లి, శంకరగల్లు పంచాయతీ లలో వైకాపా హిందూపురం పార్లమెంటు పరిశీలకులు రమేష్ రెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని బలోపేతంచేయాలని, జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడానికి ప్రతికార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే వైకాపాప్రభుత్వంలో పార్టీలకతీతంగా ఇంటింటికీ సంక్షేమపథకాలు అందాయని కానీ కార్యకర్తలను విస్మరించడంతో అధికారం కోల్పోవాల్సి వచ్చిందని కానీ ఈసారి కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పిస్తారని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని కార్యకర్తలకుతెలిపారు. తదనంతరం వైకాపా గ్రామస్థాయి కమిటీలను నియమించారు. ఈకార్యక్రమంలో సమన్వయకర్త ఈరలక్కప్ప,మండల కన్వీనర్ డిఎల్ యంజారేగౌడ్,జిబి శివకుమార్, మాజీ మంత్రి నర్సేగౌడ్, మాజీ ఎంఎల్ఏ ప్రభాకర రెడ్డి, జడ్పీటీసీ లు అనంతరాజు,భూతరాజు, సర్పంచ్ కరుణాకర్ గౌడ్,రంగేగౌడు, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం అధ్యక్షులుగా మండలంలో ముగ్గురికి అవకాశం

**పుట్టపర్తి టౌన్, జూలై 9, ప్రభాతవార్త**



ముమ్మనేని వెంకట రాముడు

పుట్టపర్తి మండలంలో సహకార సంఘం అధ్యక్షులుగా ప్రభుత్వం ముగ్గురికి అవకాశం కల్పించింది. బుధవారం ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పుట్టపర్తి సహకార సంఘం అధ్యక్షునిగా మండలానికి చెందిన ముమ్మనేని వెంకట్రాముడు, వెంగళమ్మ చెరువు సహకార సంఘం అధ్యక్షునిగా శ్రీరామ్ రెడ్డి, పెడపల్లి కి విజయ్ కుమార్ లను నూతన సహకార సంఘం అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి నిస్వార్థంగా సేవ చేసినందుకే తమకు ఈ అవకాశం దక్కిందని, ఇప్పటినుండి మరింత బాధ్యత పెరిగిందని రైతుల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. మా ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి మండల టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎన్నికైన సహకార సంఘం అధ్యక్షులను పూలమాలలు శాలబాలతో సన్మానించారు.

# అప్రమత్తంగా ఉండండి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వద్దు జిల్లా ఎస్పీ వి.రత్న



పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వి. రత్న

**పుట్టపర్తి , జూలై 09, ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువుకు గురువారం మెగా పేరెంట్స్ కార్యక్రమంకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తాగు లేకుండా అప్రమత్తంగా ఉండాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర విద్యాశాఖ



భద్రతకు విచ్చేసిన పోలీస్ అధికారులు

మంత్రి నారా లోకేష్ కొత్త చెరువులోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసులకు జిల్లాఎస్పీ వి.రత్న జిల్లా పోలీస్‌కార్యాలయ ఆవరణం లో బుధవారం బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సత్యసాయి ఎయిర్పోర్ట్ నుండి కొత్తచెరువు పట్టణం వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారా లోకేష్‌లు పర్యటించే రూట్ రూఫ్‌టాప్ ప్రాంతాలలో, సిఎం కాన్వాయ్, సభ ప్రాంగణం, జూనియర్ కళాశాల మరియు బాలుర, బాలికల పాఠశాలల్లో జరిగే కార్యక్రమాలు తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే, పోలీస్ అధికారులు, మఫ్టీ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సిఎం కార్యక్రమంలో, విద్యార్థులు,వారి తల్లి దండ్రులు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటారన్నారు. ఫుడ్‌కోర్ట్, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ప్రాంతాలలో ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. విధులు నిర్వహించే సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. అందరూ సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతం చేసే విధంగా చూడాలని ఎస్పీ అధికారులకు సిబ్బందికి ఆదేశించారు. అనంతరం ఎయిర్పోర్ట్ నుండి కొత్తచెరువు వరకు ఎస్పీతో పాటు ,సీఎం భద్రత సిబ్బంది కాన్వాయ్ రిహార్సల్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, ఇలియాజ్ అహ్మద్, డీఎస్పీలు విజయకుమార్, నరసింగప్ప, శివన్నారాయణ స్వామి కె.వి మహేష్, హేమంత్ కుమార్, మహబూబ్ బాషా, ఏఆర్‌డిఎస్‌పి శ్రీనివాసులు వివిధ జిల్లాల నుంచి వచ్చిన సిఐలు, ఏఆర్‌ఆర్‌ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# తహశీల్దార్ సంతకం ఫోర్జరీ!

**సూత్రధారులను పట్టుకోవాలని ఎస్సై కి ఫిర్యాదు చేసిన తహశీల్దార్**

**కంబదూరు, జూలై 09, ప్రభాతవార్త**



మీడియాతో మాట్లాడుతున్న తహశీల్దార్ బాలకిషన్

కళ్యాణదుర్గం ఈ స్టాంపుల కుంభకోణం మరువకముందే కంబదూరు మండలం తహశీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘటన అధికారుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. వివరాల్లోకి వెళితే గ్రామ కంఠం భూమిని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఓ వ్యక్తి కంబదూరు మండల తహశీల్దార్ బాలకిషన్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలు సృష్టించినట్లు కళ్యాణదుర్గం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు గుర్తించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఫోర్జరీ సంతకాలు చేసిన భూ పత్రాలను రిజిస్ట్రేషన్ కొరకు ఓ వ్యక్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు తీసుకెళ్లారు. పత్రాలను పరిశీలించిన సబ్ రిజిస్టర్ కార్యాలయం అధికారులు తహశీల్దార్ సంతకం తేడా ఉండటాన్ని గమనించి తహశీల్దార్ కు సమాచారం అందించారు. భూ దృవీకరణ పత్రాలను పరిశీలించిన తహశీల్దార్ బాలకిషన్ తన సంతకం ఫోర్జరీ చేసినట్లు నిర్ధారించారు. దీంతో ఆయన బుధవారం పోలీసులకు పిర్యాదు చేసినట్లు మీడియాకు తెలిపారు. ఇదే విషయమై ఎస్సై ప్రవీణ్ కుమార్ ను వివరణ కోరగా తహశీల్దార్ సంతకం ఫోర్జరీ అయినట్లు మండల మెజిస్ట్రేట్ అధికారి బాలకిషన్ ఇచ్చిన పిర్యాదు మేరకు దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. త్వరలోనే సూత్రధారులను గుర్తించి అరెస్ట్ చేస్తామని పోలీసులు వెల్లడించారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**కనగానపల్లి జూలై 9 ప్రభాతవార్త**



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో ఆర్డిటి స్కూల్ నందు ఆ గ్రామానికిచెందిన కుంచంరామన్న, కుంచం లక్ష్మన్న ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని వారి తండ్రి ముత్యాలప్ప అలియాస్ మార్కయ్య గారి జ్ఞాపకార్థం బుధవారం ఉచిత గుండె మరియు కంటి వైద్య శిబిరంను మార్క్ హాస్పిటల్ మరియు ఐ మిత్ర విజన్ కేర్ హాస్పిటల్ అనంతపురం వారి సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 69 మంది గుండెకు సంబంధించిన పరీక్షలు మరియు 42 మంది కంటికి సంబంధించిన పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుంచం రామన్న, కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంజెపి కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహశీల్దారు శ్రీధర్

**గుడిబండ జులై 09 ప్రభాతవార్త**



కళాశాలను పరిశీలిస్తున్న తహశీల్దారు

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు పూలే బాలికల కళాశాలను తహశీల్దారు శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బాలికలకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రిన్సిపాల్ ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. తదనంతరం వంటశాలను పరిశీలించి వంటశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించి మండలానికి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ క్రిష్ణమూర్తి, అధ్యాపకులు శివలింగప్ప తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

